సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ



వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న ఆనంద్‌కుమార్

మల్కాపురం: దివ్యాంగులను అన్ని విధాల వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. హనుమాన్‌సంజీవ్‌కాలనీ వద్ద బుధవారం ఇద్దరి దివ్యాంగులకు వీల్ చైర్లను తన సొంత నిధులతో అందజేశారు. కార్యక్రమంలో పుర్రె సురేష్‌యాదవ్, ఆదినారాయణ,భూపతి,వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పీవీకి పరామర్శ



పీవీ సురేష్‌తో మాట్లాడుతున్న మాజీ జేడీ లక్ష్మీనారాయణ

మల్కాపురం: సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ బుధవారం 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ నివాసానికి వచ్చారు. ఇటీవల పి.వి తల్లి మృతి చెందడంతో ఆయన్ను పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని చెప్పారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గోపాలపట్నం: జీవీఎంసీ 52వ వార్డు పరిధి శాంతినగర్, మర్రిపాలెం వుడాలేఅవుట్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శాతినగర్ ప్రాంతంలో అంబేడ్కర్ నగర్, శాంతినగర్, నేతాజీనగర్, గురజాడనగర్, ఎన్ఏడీ ప్రాంతాలు, మర్రిపాలె వుడాలేఅవుట్ పరిధిలో పాతకరాసా, సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాంతం, ఎన్ఏడీ, గణేష్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు మహిళ



కుమారిని ఆమె తండ్రికి అప్పగిస్తున్న సీఐ ఈదుల నరసింహారావు

గోపాలపట్నం: పాత గోపాలపట్నం ప్రాంతంలో అనుమానాస్పదంగా కనిపించిన మహిళను కుటుంబ సభ్యుల చెంతకు గోపాలపట్నం పోలీసులు చేర్చారు. పోలీసులు తెలిపిన వివరాలు.. పాత గోపాలపట్నం ప్రాంతంలో మహిళ అనుమానాస్పదంగా కనపడడంతో పోలీసులకు స్థానిక సచివాలయ మహిళా పోలీస్ సమాచారమిచ్చింది. దీంతో ఎస్ఐ రామకృష్ణ ఆ మహిళ వివరాలు సేకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం గుంతగన్నెల గ్రామానికి చెందిన బాకు కుమారిగా గుర్తించారు. భర్తతో గొడవ పడి ఇంటి నుంచి బయటకు వచ్చిందని సీఐ ఈదుల నరసింహారావు తెలిపారు. డుంబ్రిగుడ పోలీసులకు సమాచారమివ్వడంతో మహిళ తండ్రి గోపాలపట్నం స్టేషన్ వచ్చారు. దీంతో ఆమెను తండ్రికి అప్పగించారు.

'పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి'

పెదగంట్యాడ: పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని ఆల్ పర్సనల్ రిటైర్డ్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కణితి అప్పలరాజు కోరారు. పెదగంట్యాడ సీడబ్ల్యూసీలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్లకు వైద్య సౌకర్యం కల్పించాలని, రైలు ప్రయాణాల్లో 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దీనబంధు, గురునాథ్ పాల్గొన్నారు.

జగనన్నది సంక్షేమ పాలన

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి
- 59వ వార్డులో ఉత్సాహంగా గడప గడపకు..



59వ వార్డులో ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



57వ వార్డులో మహిళలకు పథకాల బ్రోచర్ అందజేస్తున్న పశ్చిమ సమన్వయకర్త ఆనంద్ కుమార్

మల్కాపురం: రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తూ దేశంలోని పలు రాష్ట్రాలకు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 59వ వార్డు వాయుపుత్రకాలనీలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ తన ప్రజాసంకల్పయాత్రలో పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత మన జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా కొత్త పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాలన చూసి తట్టుకోలేక గిట్టని వారు లేనిపోని ఆరోపణలు,బురద జల్లే యత్నాలు చేస్తున్నారని విమర్శించారు.ఎవరైతే విమర్శిస్తున్నారో వారి ఇంట్లో వారే జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారని వివరించారు. పార్టీని చూసి, కులాలు, వ్యక్తులను చూసి తమ ప్రభుత్వం పని చేయదన్నారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ నాయకులు పుర్రె సురేష్‌యాదవ్, 58, 59, 60వ వార్డుల పరిశీలకులు పిల్లా కన్నబాబు, వార్డు పార్టీ ఇన్‌చార్జి రేవళ్ల సత్యనారాయణ,ఎం.పెంటారావు, వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్లు తోనంగి వెంకటరమణియాదవ్,చుక్క వరలక్ష్మి, కనక మహాలక్ష్మి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ మళ్ల ధనలత, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

కంచరపాలెం: అభివృద్ధి– సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 57వ వార్డు ఆశవానిపాలెంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందే లా సీఎం వైఎస్ జగన్ పని చేస్తున్నారని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని ప్రజలను ఆయన కోరారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి, బాకి శ్యామ్‌కుమార్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి పల్లా ఎర్ని కుమార్, దశావతారం, సూర్యనారాయణ, రాము, బుజ్జమ్మ నాయకులు శ్రీను, భోగేష్, జయలక్ష్మి, రాజు, పాలవేణి, సురేష్, ఎర్రన్న సత్యవతి, వెంకటి, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తా

- జగనన్న కోసం అంతా సైనికుల్లా పని చేయాలి
- ఆడారి ఆనంద్‌కుమార్



ఆడారి ఆనంద్‌కుమార్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ కొణతాల సుధ దంపతులు

మల్కాపురం: పార్టీని నమ్ముకుని పని చేస్తున్న కార్యకర్తలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తానని వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఆనంద్‌కుమార్ పశ్చిమ సమన్వయకర్తగా నియమితులై ఏడాది కావడంతో 61వ వార్డు ఆర్‌కేపురం వద్ద బుధవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సుధ దంపతులు ఆనంద్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో జగనన్న వెంట నడిచిన వారిని విస్మరించకుండా అండగా నిలిచారన్నారు. అదే మాదిరిగా పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ ఏదో ఒక పదవి ఇచ్చి సంఘంలో గౌరవం కల్పించారని చెప్పారు.2019 ఎన్నికల్లో జగనన్న విజయానికి ఏ మాదిరిగా కార్యకర్తలు శ్రమించారో 2024లో జరగబోవు ఎన్నికల్లో మరింత రెట్టించిన ఉత్సాహంతో పని చేసి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు,నాయకులు దాడి సత్యనారాయణ,కొల్లి నూకరెడ్డి,భోగవల్లి నాగభూషణం,మూగి సూర్యనారాయణ,బాలు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదు బ్యాగ్ అందజేత



నగదు బ్యాగ్‌ను పాత్రుడుకు అందజేస్తున్న క్రైం ఎస్ఐ సల్మాన్ బేగ్

సింహాచలం: నగదుతో ఉన్న బ్యాగ్ పోగొట్టుకున్న వృద్ధుడికి తిరిగి ఆ బ్యాగ్ అందజేశారు పెందుర్తి క్రైం పోలీసులు. వివరాలు.. జీవీఎంసీ 94వవార్డు పరిధి నాయుడుతోటకు చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ పి.ఎస్.పాత్రుడు ఇంటి నుంచి నాయుడుతోటలోని చర్చికి ఆటోలో వెళ్లారు. అక్కడ ఆటో దిగి బ్యాగ్ మరిచిపోయాడు. ఆ బ్యాగ్‌లో రూ.20వేల నగదు ఉండడంతో పెందుర్తి క్రైం పోలీసులను ఆశ్రయించారు. క్రైం ఎస్ఐ సల్మాన్ బేగ్ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్నారు. వృద్ధుడు ప్రయాణించిన ఆటో గురించి కమాండ్ కంట్రోల్ ద్వారా సీసీ కెమెరాల్లో గుర్తించారు. ఇదిలావుండగా ఆటో డ్రైవర్ మళ్లీ చర్చి వద్దకు వచ్చి ఆ బ్యాగ్‌ను చర్చికి సమీపంలోని కూరగాయల వ్యాపారికి అందజేశాడు. పోలీసులు ఆటో డ్రైవర్‌ను గుర్తించడంతో వ్యాపారి వద్ద ఉన్న బ్యాగును పోలీసులకు అప్పగించాడు. ఎస్ఐ సల్మాన్ బేగ్ బాధితుడికి నగదు ఉన్న బ్యాగ్ అందజేశారు.దీంతో పోలీసులకు పాత్రుడు ధన్యవాదాలు చెప్పారు.

10న షిప్‌యార్డు కో–ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు

సింధియా: హిందూస్థాన్ షిప్‌యార్డ్ వర్కర్స్ కో–ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ పాలక వర్గం ఎన్నికలు ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్నారు. నామినేషన్ల ప్రక్రియ సోమవారంతో ముగియగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. ఈ ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్ల స్థానాలకు 44 మంది నామినేషన్లు వేశారు. ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, జనసేన యూనియన్లు ఒంటరిగా పోటీ చేస్తు న్నాయి. ఐఎన్‌టీయూసీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుండగా, సీఐటీయూ, ఏఐటీయూసీ, జనసేన ఆరు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఇక వైఎస్సార్‌టీయూసీ, టీఎన్‌టీయూసీ, బీయంఎస్ యూని యన్లు ఉమ్మడిగా పోటీలోకి దిగుతున్నాయి. మొత్తం 8 జోన్లుగా ఎన్నికలు నిర్వహిస్తారు. 10వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం అధికారులు ఫలితాలు వెల్లడిస్తారు.

రేపు జాబ్‌మేళా



జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి తదితరులు

పెదగంట్యాడ: స్టీల్‌సిటీ న్యూ ఐటీఐలో ఈ నెల 7న జాబ్ మేళా నిర్వహించనున్నామని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. జాబ్‌మేళా పోస్టర్‌ను స్థానిక టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యమన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ చదువుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రీజనల్ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి రోహిణి వివరాలను వెల్లడించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు 11 ప్రముఖ కంపెనీల్లో సుమారు 500 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు వారు అర్హులన్నారు. అభ్యర్థులు ఫార్మల్ డ్రెస్ వేసుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డు, ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకురావాలని తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9014772885, 9848438254 నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, పార్టీ 76వ వార్డు ఇన్‌చార్జి దొడ్డి రమణ, డి.ఎస్. సాయికృష్ణ, చైతన్య, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోర్టు కార్మికుల నిరవధిక దీక్షలు



దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

పెదగంట్యాడ: అదానీ గంగవరం పోర్టులో పని చేస్తున్న కార్మికులకు జీతాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.ఎం. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షలు బుధవారం రెండో రోజూ కొనసాగాయి. ఈ శిబిరాన్ని సందర్శించిన శ్రీనివాస్ మాట్లాడుతూ విధుల నుంచి తొలగించిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకునే వరకూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ మాట్లాడుతూ పోర్టు యాజమాన్యం స్పందించి నిర్వాసిత కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, అన్నపూర్ణ, భారత్ బచావ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్, గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు కొవిరి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు, కోశాధికారి వాసుపల్లి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీ నాయకుల సంఘీభావం

గంగవరం పోర్టు కార్మికులు చేపట్టిన నిరవధిక దీక్షలకు కాంగ్రెస్, టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో జెర్రిపోతుల ముత్యాలు, పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులకు వసతి కోసం వినతి

అగనంపూడి: వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే షిర్డీ సాయి భక్తుల కోసం వసతి ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయించాలని అగనంపూడి షిర్డీ సాయి సేవా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కోరారు. ఆయన్ను కలిసి వినతిపత్రం అందించారు. ఆలయం హైవేను ఆనుకొని ఉండడం వల్ల వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులు ఆలయ ఆవరణలోనే స్నానాలు, అన్నపానీయాలు ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. ఆవరణలో వసతి భవనం నిర్మిస్తే యాత్రికులకు సౌకర్యంగా ఉంటుందని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ప్రతినిధులు కె.రమణారెడ్డి, డి.వ్యాసశర్మ పి.సత్యనారాయణ ఉన్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ వెస్ట్
9398184202, 9912440606

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



బీమా నగదు అందిస్తున్న 89వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు గోపి, పైడిరాజు

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో నివాసముంటున్న సూరిశెట్టి రాము ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో అతడి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, ఆళ్ల పైడిరాజు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీమా ద్వారా రూ.లక్ష వస్తాయని అందులో తక్షణ సాయంగా రూ.10వేలు అందించినట్టు తెలిపారు. మిగిలిన నగదు బ్యాంక్‌ఖాతాలో జమఅవుతుందని చెప్పారు. కార్యక్రమంలో వలంటీర్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్లు ఇలా.. రాకపోకలెలా?

సర్వీసురోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్



60వ వార్డు ఇందిరాకాలనీ రోడ్డు మధ్యలో బోరుబావి



59వ వార్డు హిమాచల్‌నగర్‌లో ఇరువైపులా పార్కు చేసిన కార్లు



రోడ్డుకు అడ్డంగా పెట్టిన కాంక్రీట్ మిక్సర్ మెషీన్

మల్కాపురం: నలుగురు నడిచే దారుల్లో వాహనాలను ఇష్టానుసారం పార్కింగ్ చేస్తున్నారు.ఈ కారణంగా ఆయా మార్గాలలో రాకపోకలకు పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.జీవీఎంసీ 59వ వార్డు హిమాచల్ నగర్‌కు వెళ్లే మార్గంలో స్థానికులు తమ కార్లను సేవా మార్గంలో ఇరువైపులా పార్కు చేశారు.దీంతో ఆ మార్గంలో కనీసం ఆటో కూడా రాలేని పరిస్థితి నెలకుంటుంది.

- జీవీఎంసీ 60వ వార్డు ఇందిరాకాలనీ నుంచి గుల్లలపాలెం,వుడాకాలనీ,బర్మాకాలనీకి వెళ్లే మార్గం మధ్యలో బోరుబావి ఉంది.చీకటి సమయంలో ఇటువైపు వచ్చే వారు ఈ బోరుబావిని గుర్తించలేక గాయాలపాలవుతున్నారు. అలాగే ఇదే వార్డు ఇందిరాకాలనీ నుంచి జవహర్‌నగర్ వెళ్లే మార్గంలో ఓ భవన నిర్మాణ కాంట్రాక్టర్ కాంక్రీట్ మిక్సర్‌ను నిర్లక్ష్యంగా విడిచెపెట్టాడు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.ఈ మార్గంలో జనతాకాలనీకి ఆర్టీసీ బస్సు వెళ్తుంది. మిక్సర్ అడ్డంగా ఉండడంతో బస్సు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు.

సమాచారమ్

ఐటీఐ C/O కంచరపాలెం



కంచరపాలెంలోని ప్రభుత్వ ఐటీఐ

కంచరపాలెం: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)ల్లో టెన్త్ పూర్తి చేసిన ఆసక్తి గల విద్యార్థులు చేరవచ్చు. సీట్ల ట్రేడ్లు, కౌన్సెలింగ్ తదితర వివరాలు తెలుసుకునేందుకు కంచరపాలెం ఐటీఐ జంక్షన్‌లోని మూడు ఐటీఐల్లో సంప్రదించవచ్చు. కంచరపాలెం పాత ఐటీఐ, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రభుత్వ బాలికల ఐటీఐ, ప్రభుత్వ ఐటీఐ గడుపిల్లి(నరవ–కంచరపాలెం ఐటీఐలో ఉంది)కి సంబంధించిన సమాచారాన్ని కింద పేర్కొన్న ప్రిన్సిపాళ్ల ఫోన్ నంబర్లకు కాల్‌చేసి తెలుసుకోవచ్చు.

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల వివరాలు

పారిశ్రామిక శిక్షణ కేంద్రం	ప్రిన్సిపాల్ పేరు	ఫోన్ నంబర్
ప్రభుత్వ పాత ఐటీఐ, కంచరపాలెం	జె.శ్రీకాంత్	99595 53187
ప్రభుత్వ బాలికల ఐటీఐ, ఇండస్ట్రియల్ ఎస్టేట్	ఎల్.గౌరీమణి	94405 96054
ప్రభుత్వ ఐటీఐ, గడుపిల్లి(నరవ)	సిహెచ్.సునీల్‌కుమార్	79813 08986

'జగనన్న సురక్ష'తో సులువుగా ధ్రువపత్రాలు

- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్
- 52వ వార్డులో 421 సర్టిఫికెట్ల పంపిణీ



లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని , తహసీల్దార్ జయ




జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు, స్థానికులు

గోపాలపట్నం: అర్హులందరూ ప్రభుత్వ పథకాలు పొందేందుకు అవసరమైన ధ్రువపత్రాలు అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. 52వ వార్డు శాంతినగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక 310, 311, 312, 313 సచివాలయాల పరిధిలో 437 దరఖాస్తులు రాగా.. 421 ధ్రువపత్రాలు అందిస్తున్నామని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా చాలా సులువుగా అనేక రకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులు పొందుతున్నారని చెప్పారు. తద్వా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత పొందుతున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నారని, లబ్ధిదారులంతా వాటిని సద్వినియోగం చేసుకోవాలని జియ్యాని శ్రీధర్ కోరారు.

సద్వినియోగం చేసుకోండి

గోపాలపట్నం తహసీల్దార్ కొర్ర జయ మాట్లాడుతూ తమ కార్యాలయ పలు విభాగాలకు సుమారు 700 దరఖాస్తులు రాగా.. కేవలం 10 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంచి అవకాశంగా భావించి ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఏపీడీ చిరంజీవి, సీహో సుధారాణి, సింహాచలం దేవస్థానం పాలక మండలి సభ్యురాలు శ్రీదేవి వర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ కృష్ణ, మారుతీ, రామకృష్ణ సచివాలయ కార్యదర్శులు, ఆర్పీలు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.


ఆదాయ ధ్రువపత్రం అందుకున్నాను



ఆదాయ ధ్రువపత్రం కోసం వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాను. రెండు రోజుల్లోనే వచ్చింది. జగనన్న సురక్ష కార్యక్రమం చాలా బాగుంది. సులువుగా సర్టిఫికెట్లు అందుతున్నాయి. ఎంతో సంతోషంగా ఉంది.

– రౌతు కృష్ణవేణి, శాంతినగర్


ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు



ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా నాకు ధ్రువపత్రాలు వచ్చాయి. కుల, ఆదాయ సర్టిఫికెట్లు లేకపోవడం వల్ల కొన్ని పథకాలు అందుకోలేక పోతున్నాను. ఇప్పుడు అర్హత సాధించాను. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.

– ఇందిర, శాంతినగర్

రెండు రోజుల్లోనే సర్టిఫికెట్ పొందాను



వలంటీర్ల సేవలు చాలా బాగున్నాయి. ఇప్పుడు జగనన్న సురక్ష ద్వారా నేను రెండు రోజుల్లోనే కుల ధ్రువీకరణ పత్రం అందుకున్నాను. ఇంటి నుంచి ఏ ఒక్క ఆఫీసుకు వెళ్లలేదు. చాలా ఆనందంగా ఉంది.

– బి దుర్గాలక్ష్మి, గణేష్‌నగర్

ప్రైవేటీకరణతో దేశ ఆర్థికవ్యవస్థ పతనం



874వ రోజు దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: దేశ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వరంగ సంస్థలే ఆధారమని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. అటువంటి సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో 874వ రోజు బుధవారం సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికవర్గాన్ని, నిర్వాసితులను, నిరుద్యోగులను నడిరోడ్డుపై పడేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆ దుశ్చర్యలను ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

వైజాగ్ వెస్ట్
9912222753, 9705933394
Office mail : sakshiadvtvsp@gmail.com